


గీరుతున్నారు. అప్పటిదాకా చంద్రవదనకి అన్యాయం చేస్తున్నానేమోనన్న ఫీలింగ్ ఎటోపోయి, ఆ స్థానంలో సుమిత్రమీద కోరిక కొండల్లే పెరిగిపోయి ఆకాశమల్లే ఆక్రమించుకుంది మనసుని.

# తేలుకుట్టిన దొంగలు

— వర్రేరాణి

**అభిరామ్ అందగాడు. భార్య చంద్రవదన అందగత్తెల్లో అందగత్తె. అభిరామ్‌కి డబ్బుంది. మంచి హోదాగల ఉద్యోగముంది.**

**చంద్రవదనతో పెళ్ళయిమూడేళ్ళవుతోంది.**

**భార్యతో అభిరామ్ పంచుకోని సుఖం లేదు. కానీ ఆవేమీ అతనికీ రోజా గుర్తు రావట్లేదు. భార్య తననెలా ప్రేమిస్తుందో, తనకి ఏదైనా అయితే ఎలా విలవిల్లాడి పోతుందో తెల్సీకూడా 'ఆ' ఆలోచనల్లో నుంచి బయట పడలేక పోతున్నాడు.**

అప్పటికెన్ని సిగరెట్లు కాల్చాడో గదంతా పొగతో నిండిపోయింది. నోరు చేదుగా, వెగటుగా అయ్యింది. కళ్ళు మండుతున్నాయి.

కోర్కెతో గుండె ఎగిరెగిరి పడుతోంది.

కారణం... పక్క పోర్షన్లో వుంటున్న సుమిత్ర అందం.

అభిరామ్ వుంటున్న ఇల్లు డూప్లెక్స్ హౌస్.

పక్క పోర్షన్ని, అభిరామ్ ఇంటిని వేరు చేసేది తొమ్మిదంగుళాల గోడ మాత్రమే!

వాళ్ళ బెడ్‌రూం, తన బెడ్‌రూం ఆనుకుని వుండడం. ఆ ఇంట్లో తుమ్మినా, దగ్గినా, ఆఖరికి బట్టలు మార్చుకుంటున్నా ఆ శబ్దాలు ఈ ఇంట్లో వినపడడం అభిరాంని రాత్రి సమయంలో మరింత అశాంతికి గురి చేస్తోంది. సుమిత్రది ప్రౌఢ వయస్సు. మొగుడు రాజారావు కూడా చక్కటి పర్సనాలిటీతో హేండ్సమ్‌గా వుంటాడు. వాళ్ళు ఈ ఇంట్లో అద్దెకి దిగి నెలరోజులు దాటుతోంది. అప్పట్నుంచీ అభిరాం సరిగా నిద్రపోతే ఒట్టు.

పెరట్లో పొద్దున్నే అభిరామ్ మొహం కడుక్కుంటున్నప్పుడో, షేవ్ చేసుకుంటున్నప్పుడో సుమిత్ర పక్కదొడ్లో బట్టలుతుకుతూనో, ఇంకేదో పని చేస్తూనే కనపడుతుంటుంది. తడిసిన చీరలో జారిన పవిటతో అతని మనసుని కలచి వేస్తుంటుంది.

★ ★ ★

ఆ రోజు జరిగిన సంఘటన అభిరామ్‌ని మరింత పిచ్చివాణ్ణి చేసింది. అతనప్పుడే బ్రష్ చేసుకుని అలవాటుగా పక్కదొడ్లోకి తొంగిచూశాడు. అప్పుడే అటుగా వెళ్తున్న సుమిత్ర ఎందుకో తలెత్తి చిరునవ్వు నవ్వి లోపలికెళ్ళింది. అభిరామ్ గుండె ఆగిపోయినట్టు అనిపించింది. అంతలో ఓ చిన్న కాగితం వుండ అభిరామ్ మీద పడింది. వంగి తీసుకుని చదివాడు. అందులో 'రాత్రికి మా దొడ్లో వేపచెట్టు కిందకి రా' అని రాసుంది.

ఆ సంఘటనే అతన్ని కోరికతో కాల్చేస్తూ అశాంతికి గురి చేస్తోంది. రాత్రెపుడు అవుతుందా అని.

'వెళ్ళాలి... వెళ్ళాలి' అనుకుంటున్నాడు పదేపదే.

'గర... గర' ఎవరో గీరుతున్న చప్పుడు ఆలోచనల్లోంచి బయట పడి చుట్టూ చూశాడు. నీలం రంగు బల్బు నిశ్చలంగా కాంతిని వెదజల్లుతోంది.

ఏక్కడా ఏ కదలికా లేదు.

చంద్రవదన మొహం నిద్రలో ప్రశాంతంగా వుంది. పెదవులు నవ్వుతున్నాయి.

మళ్ళీ అదే చప్పుడు. రిథమిక్‌గా చెవులు రిక్కించి జాగ్రత్తగా విన్నాడు. పక్క పోర్షన్ బెడ్‌రూమ్ గోడని ఎవరో కావాలని

జవాబుగా తనూ స్కూటర్ తాళం చెవితో గోడని గీరాడు. అటునుంచి మళ్ళీ అదే చప్పుడు. ఈసారి మూడుసార్లు.

ఆనందంగా నవ్వుకున్నాడు అభిరామ్. ఎట్లాగైనా సుమిత్ర తెగింపు కలది.

అయినా ఆడది తల్చుకోవాలే గానీ...

ఆలోచనాపేసి శబ్దం కాకుండా బెడ్‌మీంచి లేచాడు. చంద్రవదన కాళ్ళు ముడుచుకుని అటు తిరిగ పడుకుంది.

పక్కనున్న దుప్పటి కప్పుకుని దొడ్డి గుమ్మం తెరుచుకుని బయటికి వచ్చాడు. విదియ చంద్రుడ్ని మఘాలు పూర్తిగా కప్పేశాయి.

కటిక చీకటి. కళ్ళకేమీ కనబడ్డంలేదు. గోడమీంచి పక్కదొడ్లోకి కళ్ళు చికిలించి చూశాడు. వేపచెట్టు చీకటిని కప్పుకున్న రాక్షసిలా, లీలగా అవుపిస్తోంది. దానికింద అంతా గాఢాంధకారమే. చప్పుడు కాకుండా గోడదూకి చెట్టువేపు నడిచాడు.

చీకటిలో నిండా ముసుగు కప్పుకున్న ఆకారం అటువేపు తిరిగి నుంచుని వుంది. అభిరామ్ శరీరం ఒణుకుతోంది. తమకంతోనో, భయం చేతనో చిన్నగా నవ్వినట్టు శబ్దమైంది.

ఇంక ఆగలేకపోయాడు. ఒక్క ఉదుటున ఆ ఆకారాన్ని కావులించుకుని అందిన చోటల్లా ముద్దులు పెట్టేసు కుంటున్నాడు. ఆ ఆకారం తిరిగి అభిరామ్‌ని బలంగా వాటేసుకుని వొళ్ళంతా తడుముతోంది. ఇక ఆగలేని అభిరామ్ ఆ ఆకారం కప్పుకున్న చీరని గట్టిగా లాగేశాడు. అదే సమయంలో ఆ ఆకారం అభిరాం కప్పుకున్న దుప్పటిని పట్టుకుని గుంజింది. ఎదురుగా కనిపించిన దృశ్యానికి అభిరామ్ మనసు మొద్దుబారి పోయింది.

ముసుగులో ఉన్నది సుమిత్ర కాదు. మొగుడు రాజారావు.

రాజారావు పరిస్థితీ అదే.

చీకటిలో నిండా ముసుగు కప్పుకున్న ఆకారం అటువేపు తిరిగి నుంచుని వుంది. అభిరామ్ శరీరం ఒణుకుతోంది. తమకంతోనో, భయం చేతనో చిన్నగా నవ్వినట్టు శబ్దమైంది. ఇంక ఆగలేకపోయాడు. ఒక్క ఉదుటున ఆ ఆకారాన్ని కావులించుకుని అందిన చోటల్లా ముద్దులు పెట్టేసు కుంటున్నాడు. ఆ ఆకారం తిరిగి అభిరామ్‌ని బలంగా వాటేసుకుని వొళ్ళంతా తడుముతోంది. ఇక ఆగలేని అభిరామ్ ఆ ఆకారం కప్పుకున్న చీరని గట్టిగా లాగేశాడు. అదే సమయంలో ఆ ఆకారం అభిరాం కప్పుకున్న దుప్పటిని పట్టుకుని గుంజింది. ఎదురుగా కనిపించిన దృశ్యానికి అభిరామ్ మనసు మొద్దుబారి పోయింది.

అప్పుడే గాలి బలంగా వీచి మేఘాలు చంద్రుడికడ్డం తొలిగయి. గుడ్డి వెలుగులో రాజారావు మొహం పాలిపోయి వుండడం స్పష్టంగా కనిపిస్తోంది. ముందుగా తేరుకున్న అభిరామ్ మెదడు వేగంగా ఆలోచిస్తోంది.

తన రోజా సుమిత్రను చూస్తున్నట్టే రాజారావు తన భార్యని చూస్తున్నట్టున్నాడు. ముందుగా ధైర్యం చేసి రాజారావు చంద్రవదనకి ఉత్తరం రాశాడు. అది తన చేతుల్లో పడింది. దాన్ని సుమిత్ర తనకోసం రాసినట్టు పొరపాటు పడ్డాడు. గోడని గీరింది కూడా రాజారావేనన్న మాట. అది సుమిత్ర చేసిన పనని తను భ్రమించాడు. సుమిత్ర పలకరింపుగా నవ్విన నవ్వుని తను అపార్థం చేసుకున్నాడన్న మాట.

సిగ్గుతో, అవమానంతో తల పగిలి పోతున్నట్టు అనిపించింది అభిరామ్‌కి.

చంద్రవదన కూడా పలకరింపుగా నవ్విన నవ్వుని రాజారావు అర్థం చేసుకుని ఉత్తరం రాశాడు.

అంటే సుమిత్ర, చంద్రవదనలకీ విషయం 'అస్సలు' తెలీదన్న మాట. కీచకులు కాపురముంటుంది తామిద్దరి మనస్సుల్లోనే నన్నమాట. ఇక ఆలోచించలేక గిరుక్కున వెనుదిరిగాడు. తిరుగుతూ... రాజారావు వేపు చూశాడు.

ఆ మొఖంలో కూడా ఇవే ఆలోచనలు... ప్రస్ఫుటంగా!

మర్నాడు రెండు పోర్షన్ల ముందు 'టూ-లెట్' బోర్డులు తగిలించి వున్నాయి.